క్లుప్తంగా

కాకాణి నివాళి



రేణుకాదేవి భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న కాకాణి

పొదలకూరు : మండలంలోని చాటగొట్ల వైఎస్సార్‌సీపీ నేత నలగర్ల విజయభాస్కర్ సోదరి కాకాణి గోవర్ధన్‌రెడ్డితో చదువుకున్న మద్దసాని రేణుకాదేవి అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న కాకాణి చాటగొట్లలో ఆమె భౌతికకాయం వద్ద సోమవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేణుకాదేవి చదువుకునే రోజుల్లో ఎంతో చురుకుగా ఉండేవారని గుర్తుచేసుకున్నారు. ఆమె కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మండలంలోని దుగ్గుంటరాజుపాళెం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత ముప్పాళ్ల మోహన్‌రాజు దశదినకర్మకు కాకాణి హాజరై ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఎంపీటీసీ సభ్యుడు కేతు రామిరెడ్డి, సర్పంచ్ వెంకటరమణయ్య, పెదమల్లు రమణారెడ్డి, నాయకులు సుందరయ్య, పెంచలనాయుడు, దేగా జయరామయ్య ఉన్నారు.

కాంతమ్మతల్లికి గ్రామోత్సవం

పొదలకూరు : మండలంలోని ఇనుకుర్తి గ్రామంలో ఉన్న కాంతమ్మతల్లి ఆశ్రమంలో ఆరాధన మహోత్సవంలో భాగంగా సోమవారం గ్రామోత్సవం నిర్వహించారు. ఇనుకుర్తి, ముదిగేడు, డేగపూడి గ్రామాల మీదుగా గ్రామోత్సవం సాగింది. ఆశ్రమ పీఠాధిపతి నాగ సుబ్బారెడ్డిస్వామి, భక్త బృందం పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

పొదలకూరు : ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ జన్మదినం సందర్భంగా స్థానిక పంచాయతీ బస్టాండ్‌లో జనసేన నాయకులు సోమవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎస్సై హనీఫ్ శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు మస్తాన్‌బాబు, జనసేన నేత ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి వైఎస్సార్

• మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి



విడవలూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే ప్రసన్న, మండల నాయకులు

విడవలూరు : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల పక్షపాతి అని, ఆయన పాలన ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన విడవలూరులోని వైఎస్సార్ విగ్రహం వద్ద సోమవారం జరిగిన వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి పేదల గుండెల్లో చిరునవ్వులు కురిపించిన నాయకుడు వైఎస్సార్ అని గుర్తుచేశారు. ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలు ప్రవేశపెట్టి విద్య, వైద్యాన్ని పేద ప్రజలకు మరింత చేరువ చేశారన్నారు. వైఎస్సార్ మరణించిన తర్వాత ప్రతిపక్ష నాయకులు, శత్రువులు సైతం కన్నీరు పెట్టుకున్నారన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూండ్ల అచ్యుత్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు కాటంరెడ్డి నవీన్‌రెడ్డి, సర్పంచ్ ప్రవీణ్‌కుమార్, పార్టీ నేతలు కొండూరు లక్ష్మీనారాయణరెడ్డి, తిక్కవరపు జనార్దన్‌రెడ్డి, రావెళ్ల మల్లికార్జున, తుమ్మగుంట శశికుమార్, బుచ్చింగారి తిరుపతయ్య, అనపల్లి ఉదయ్‌భాస్కర్, మండలంలోని సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆయన ఆశయాలను కొనసాగిద్దాం

కోవూరు : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలను కొనసాగిద్దామని డీఏఏబీ మాజీ చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. స్థానిక మైథిలీ సెంటర్ వద్ద, సాయిబాబా ఆలయం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి ఆయన పూలమాలలు నివాళులర్పించారు. అనంతరం కొద్దిసేపు మౌనం పాటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి డాక్టర్ వైఎస్సార్ అని గుర్తుచేశారు. మహానేత ఆశయస్ఫూర్తితో ఆయన కుమారుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నలుబోలు సుబ్బారెడ్డి, సొసైటీ చైర్మన్ రామిరెడ్డి మల్లికార్జునరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, వైస్ ఎంపీపీ శివుని నరసింహులురెడ్డి, సర్పంచ్ ఏడెం లక్ష్మీకుమారి, ఎంపీటీసీ సభ్యులు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర

కొడవలూరు : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని డీసీఎమ్మెస్ మాజీ చైర్మన్ వీరి చలపతిరావు అన్నారు. నార్తురాజుపాళెంలోని వైఎస్సార్ విగ్రహానికి సోమవారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో నిలిచిపోయాయన్నారు. ఉచిత కరెంటుతో రైతులకు అండగా నిలిచారని గుర్తుచేశారు. వైఎస్సార్ సుపరిపాలనను ప్రజలకు ఎప్పటికీ మరచిపోలేరన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, ఎంపీపీ గాలి జ్యోతి, సర్పంచ్‌లు బి.సుప్రియ, వి.నవీన్, ఎం.రంగారెడ్డి, నాయకులు ఎ.మోహనకృష్ణ, పి.నాగశ్రీనివాసులురెడ్డి, కె.శ్రీనివాసులురెడ్డి, ఆర్.రాజేష్‌రెడ్డి, ఎం.గిరిధర్‌రెడ్డి, ఎస్.మాణిక్యరావు, ఎండీ.కరిముల్లా, జి.జనార్ధన్‌రెడ్డి, కె.మోహన్‌రావు, ఎం.మల్లికార్జున, డి.శివకుమార్ పాల్గొన్నారు.

మరపురాని మహానేత

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : మరపురాని మహానేత దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ అన్నారు. పట్టణంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పార్టీ కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహం వరకు సోమవారం ర్యాలీ చేపట్టారు. పూలమాల వేసి నివాళి అర్పించారు. జోహార్ వైఎస్సార్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ, రూరల్ కన్వీనర్లు మల్లికార్జునరెడ్డి, సీహెచ్ సతీష్‌రెడ్డి, సీనియర్ నాయకుడు కోడూరు మధుసూదన్‌రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కోవూరు మండల కేంద్రంలో..



కొడవలూరు : వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన చలపతిరావు

చెల్లాయపాళెంలో..

మండలంలోని చెల్లాయపాళెం గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాఘవ, కృష్ణయ్య, సాల్మన్‌రాజు, చిన్నయ్య, రమేష్ పాల్గొన్నారు

ఇందుకూరుపేట : మండలంలోని దేవిసిపేటలో వైఎస్సార్ విగ్రహానికి ఏపీఎల్‌డీఏ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ శ్రీహరికోట జయలక్ష్మి, మాజీ జెడ్పీటీసీ బీవీ రమణయ్య, శ్రీకాంత్, వెంకటరమణయ్య, నవీన్ పాల్గొన్నారు. కొరుటూరులో వైఎస్సార్‌సీపీ నేత షేక్ షబ్బీర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పామంజి శ్రీనివాసులు, శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. జగదేవిపేట, గంగపట్నంలో జరిగిన కార్యక్రమంలో సునీల్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, పంబాల జనార్దన్‌రెడ్డి, వేణుంబాక మహీధర్‌రెడ్డి, దండిగుంట ఫణీంద్రనాయుడు, సంతోష్‌గౌడ్, రవి పాల్గొన్నారు.



బుచ్చిరెడ్డిపాళెం రూరల్: బస్టాండ్ సెంటర్ వద్ద..



బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : చెల్లాయపాళెంలో..



ఇందుకూరుపేట: దేవిసిపేటలో..



ఇందుకూరుపేట: కొరుటూరులో..

పంచాయతీ కార్యదర్శిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

కొడవలూరు : మండలంలోని కొత్తవంగల్లు పంచాయతీ కార్యదర్శి సురేష్‌పై ఆ గ్రామ సర్పంచ్ ఆమవరపు సింధు సోమవారం కలెక్టర్ ఆనంద్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు పూర్తయినప్పటికీ బిల్లులు అప్‌లోడ్ చేయడం లేదని, పంచాయతీ సమావేశంలో తీర్మాణాలు చేశాక ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం లేదని చెప్పారు. 15 రోజులకోసారి ఆయన కార్యాలయానికి వస్తున్నారని, దళిత సర్పంచ్‌గా ఉన్న తనకు గది కూడా కేటాయించకుండా అవమానిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అతనిపై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

కామాక్షితాయి సేవలో..



అతిథులకు తీర్థ ప్రసాదాలు అందజేస్తున్న ఆలయ సిబ్బంది

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : మండలంలోని జొన్నవాడలో కొలువైన మల్లికార్జున సమేత కామాక్షితాయి అమ్మవారిని పదో ఆంధ్రా నావల్ కమాండింగ్ ఆఫీసర్ గణేశ్ బాలాజీ కుటుంబసమేతంగా సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ అర్వభూమి వెంకటశ్రీనివాసులురెడ్డి అతిథులను సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

హెచ్‌ఐవీపై అవగాహన



విడవలూరు : మండలంలోని రామతీర్థం సచివాలయంలో చైల్డ్ ఫర్ ఇండియా లింక్ స్కీమ్ ఆధ్వర్యంలో హెచ్‌ఐవీపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యురాలు సుప్రియ మాట్లాడుతూ హెఐవీ/ఎయిడ్స్ పట్ల గ్రామ ప్రజలు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

సమస్యల పరిష్కారానికి వినతి

• కలెక్టరేట్‌లో అర్జీల అందజేత

నెల్లూరు(దర్గామిట్ట) : కోవూరు, సర్వేపల్లి నియోజకవర్గాల నుంచి పలువురు బాధితులు తమ సమస్యలను స్థానిక అధికారులు పరిష్కరించడం లేదని నెల్లూరులోని కలెక్టరేట్‌కు తరలివెళ్లారు. అక్కడ పలువురు ఉన్నతాధికారులకు అర్జీలు సమర్పించారు.

పోలీస్ కార్యాలయంలో..

నెల్లూరు(క్రైమ్): నెల్లూరులోని ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్‌హాల్లో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. పలువురు వినతులను పోలీస్ ఉన్నతాధికారులకు అందజేశారు.

ఆచూకీ కోసం..

తోటపల్లిగూడూరు, కొడవలూరుకు చెందిన ఇద్దరు మహిళలు తమ కుమార్తెలు ఇంటి నుంచి అదృశ్యమయ్యారని, స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సాంకేతికత ఆధారంగా శోధించి బాలికలను తల్లిదండ్రులకు అప్పగించాలని కొడవలూరు, టీపీగూడూరు పోలీసులను ఎస్పీ ఆదేశించారు.

వీసా ఇప్పిస్తానని..

సౌదీ వెళ్లడానికి వీసా ఇప్పిస్తానని బుచ్చిరెడ్డిపాళేనికి చెందిన వెంకటశేషారెడ్డి, రమాదేవి దంపతులు రూ.లక్షలు నగదు తీసుకుని మోసగించారని అదే ప్రాంతానికి చెందిన ఓ మహిళ ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు.

వేధింపులకు గురిచేస్తున్నారంటూ..

ఇందుకూరుపేటకు చెందిన ఓ వ్యక్తికి, కుటుంబసభ్యులకు గుర్తుతెలియని వ్యక్తులు చెడుగా ఉత్తరాలను పంపుతూ మానసికంగా వేధిస్తున్నారు. ఈ విషయంపై బాధితులు అర్జీ ఇచ్చారు.

తప్పుడు నివేదిక ఇచ్చారు



మాది గంగవరం రామచంద్రాపురం కాలనీ. నాకు సర్వే నంబర్ 123–2లో 0.6 1/2 సెంట్ల భూమి ఉంది. కొందరు ప్రలోభ పెట్టడంతో రెవెన్యూ అధికారులు వేరే వారికి పట్టాదారు పాస్‌పుస్తకం మంజూరు చేశారు. గ్రామ తలారి శ్రీనివాసులు అవినీతికి పాల్పడి రెవెన్యూ ఉన్నతాధికారులకు తప్పుడు నివేదిక ఇచ్చారు.

– తుమ్మతాటి చిన్నయ్య, కోవూరు మండలం

వీఓఏపై చర్యలకు డిమాండ్

బుచ్చిరెడ్డిపాళెం రాయలసీమ కాలనీ, పోలినాయుడు చెరువుకు చెందిన ఎస్టీ యానాదులు జనతా పొదుపు గ్రూపు సభ్యుల బ్యాంక్ లోన్ నగదును సొంత స్త్రీ నిధి ఖాతాకు జమ చేసుకున్న వీఓఏ పి.సునీతపై చర్యలు తీసుకోవాలి.

– యానాదుల సంక్షేమ సంఘం నాయకులు

గణేశ్ ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి



పొదలకూరు : మాట్లాడుతున్న సీఐ రాంబాబు



మనుబోలు : మాట్లాడుతున్న ఎస్సై రాకేష్

పొదలకూరు : గణేశ్ ఉత్సవాల నిర్వహణకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని పొదలకూరు సీఐ ఆర్.రాంబాబు తెలిపారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఎస్సై హనీఫ్‌తో కలిసి సీఐ సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. సింగిల్ విండో విధానం ద్వారా ప్రభుత్వం అనుమతులను సులభతరం చేసినట్లు తెలిపారు. అన్ని శాఖలను సమన్వయ పరిచి అనుమతి పత్రాలను అందజేస్తామన్నారు. నిర్వాహకులు 79950 95800 నంబర్‌కు హాయ్ అనే సందేశం పంపితే అనుసరించాల్సిన సమాచారం వాట్సప్ ద్వారా పంపుతామన్నారు. మండపాల ఏర్పాటు కోసం కమిటీ సభ్యుల వివరాలు, ప్రదేశం, పోలీస్ స్టేషన్ పరిధి, మండపం ఎత్తు, విగ్రహం వివరాలు, నిమజ్జనం ఎక్కడ చేస్తారు.. తదితర వివరాలను వెబ్‌సైట్ ద్వారా నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. నిబంధనల మేరకు ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు.

సింగిల్ విండో విధానం ద్వారా అనుమతులు

మనుబోలు : ప్రభుత్వం వినాయక మండపాల ఏర్పాటు కోసం సింగిల్ విండో విధానాన్ని తీసుకొచ్చిందని, దీని ద్వారా సులభతరంగా అనుమతులు పొందవచ్చని ఎస్సై శివ రాకేష్ తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. గతంలో విగ్రహాల ఏర్పాటు కోసం విద్యుత్, అగ్నిమాపక, పంచాయతీ, పోలీస్ తదితర శాఖల నుంచి అనుమతులు పొందాల్సి ఉండేదని, ప్రస్తుతం సింగిల్ విండో ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు.

గొలగమూడిలో గిరిజన చైతన్య సదస్సు

వెంకటాచలం : మండలంలోని గొలగమూడి గ్రామంలో సింహపురి వైద్య సేవాసమితి ఆధ్వర్యంలో గిరిజన యువతీ, యువకులకు చైతన్య సదస్సును సోమవారం నిర్వహించారు. సమితి వైస్ చైర్మన్ బాలు సుబ్బారావు మాట్లాడుతూ మా సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. వెనుకబడిన గిరిజన కుటుంబాల్లోని విద్యార్థులు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని వివరించారు.



సమావేశంలో పాల్గొన్న గిరిజన యువత

రాజన్న ఆశయాలు చిరస్మరణీయం



తోటపల్లిగూడూరు మండల కార్యాలయం ఎదుట వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పార్టీ నేతలు

తోటపల్లిగూడూరు : దివంగత ముఖ్యమంత్రి రాజన్న ఆశయాలు చిరస్మరణీయమని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్యగౌడ్ అన్నారు. మండల పరిధిలో వాడవాడలా వైఎస్సార్ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఈ క్రమంలో మండల కార్యాలయం ఎదుట ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నేతలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శంకరయ్య గౌడ్ మాట్లాడుతూ మాట తప్పని, మడమ తిప్పని నాయకుడిగా వైఎస్సార్ ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో ప్రజా రంజక పాలన సాగించారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు ఎంబేటి శేషమ్మ, నెల్లూరు ఏఎంసీ డైరెక్టర్ మన్నెం సుబ్రహ్మణ్యంగౌడ్, నాయకులు టంగుటూరు పద్మనాభరెడ్డి, చెరుకూరు శ్రీనివాసులునాయుడు, నెల్లిపూడి సునీల్‌రెడ్డి, తూపిలి ఉదయ్‌కుమార్‌రెడ్డి, మన్నెం చిరంజీవులగౌడ్, చిల్లకూరు ప్రవీణ్‌రెడ్డి, నవీణ్, తాని తిరుపతయ్య, రాయపు శీనయ్య, ఎంబేటి సంధ్యారాణి, గోడా శేఖర్, హరిప్రసాద్, నవీన్, ప్రవీణ్, మల్లి తదితరులు పాల్గొన్నారు.

చరితార్థుడు డాక్టర్ వైఎస్సార్

ముత్తుకూరు : ప్రజారంజక పాలన అందించడం ద్వారా దివంగత వైఎస్సార్ చరితార్థులయ్యారని జెడ్పీటీసీ సభ్యుడు బందెల వెంకటరమణయ్య, ఎంపీటీసీ సభ్యులు ఉప్పల హైమావతమ్మ, మల్లిక బ్రహ్మయ్య అన్నారు. మండలంలోని బ్రహ్మదేవిలో దివంగత వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాజన్న పాలన ఒక్క వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమన్నారు. మాజీ సర్పంచ్ కట్టా సుబ్రహ్మణ్యం, నాయకులు షేక్ మస్తాన్, షేక్ బషీర్, షేక్ జమీల్ తదితరులు పాల్గొన్నారు.

మరణం లేని మహానేత

మనుబోలు : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి మరణం లేని మహానేత అని, జనరంజక పాలనతో జనం గుండెల్లో ఎప్పటికీ ఉండిపోతారని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. మనుబోలు మండల కేంద్రంలో వైఎస్సార్ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, అభిమానులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా పేద ప్రజల సంక్షేమం కోసం వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ గృహాలు, 108 తదితర పథకాలతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బి.మధుసూదన్‌రెడ్డి, కె.చంద్రశేఖర్‌రెడ్డి, ఎం.రవీంధర్‌రెడ్డి, సీహెచ్ నవకోటి, దయాకర్, భాస్కర్‌గౌడ్, మణి, కిశోర్‌నాయుడు, మహేంద్రవర్మ, సుధాకర్‌రెడ్డి, వేణుగోపాల్ పాల్గొన్నారు.

మహానేతకు ఘన నివాళి

పొదలకూరు : పట్టణంలోని పార్టీ కార్యాలయంలో దివంగత వైఎస్సార్ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ సభ్యురాలు తెనాలి నిర్మలమ్మ, సర్పంచ్ చిట్టెమ్మ, వాకాటి శ్రీనివాసులురెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు పెదమల్లు రమణారెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ గోగిరెడ్డి గోపాల్‌రెడ్డి, ఎమ్పీటీసీ జి.శ్రీనివాసులు వైఎస్సార్ సేవలను కొనియాడారు. అనంతరం ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వై.పెంచలరెడ్డి, డి.విజయభాస్కర్‌రెడ్డి, హేమంత్, ఖాదర్, వేమారెడ్డి, జి.వేణుగోపాల్‌రెడ్డి, చలపతిరావు, ప్రసాద్ పాల్గొన్నారు.

చిన్నారులకు ఫలాహారం

వెంకటాచలం : వెంకటాచలంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకటశేషయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానికంగా ఉన్న మానసిక వికలాంగుల కేంద్రంలో చిన్నారులకు పండ్లు, స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వెంకటశేషయ్య మాట్లాడుతూ వైఎస్సార్ హయాంలో సమాజంలో అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరిగిందని, తరువాత ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పేదలకు పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అందాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు నాటకం శ్రీనివాసులు, అడపాల ఏడుకొండలు, పార్టీ నేతలు మందల పెంచలయ్య, నరేష్‌నాయుడు, నలగర్ల నరసింహారావు పాల్గొన్నారు.

సర్వేపల్లిలో..

సర్వేపల్లి గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కసుమూరు గ్రామంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ మందా కవిత, సర్పంచ్ కడివేటి శివ, గుర్రం పుట్టయ్య, చీకుర్తి నరసయ్య, మందా కృష్ణ పాల్గొన్నారు.



ముత్తుకూరు : బ్రహ్మదేవిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న పార్టీ శ్రేణులు



వెంకటాచలం : మానసిక వికలాంగుల కేంద్రంలో చిన్నారులకు పండ్ల పంపిణీ



వెంకటాచలం : సర్వేపల్లిలో..



మనుబోలు: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు



వెంకటాచలం : కసుమూరులో..



పొదలకూరు పార్టీ కార్యాలయంలో..

మొక్కలు నాటడంలో భాగస్వాములు కావాలి



మొక్క నాటుతున్న ఇన్‌చార్జి వీసీ

• ఇన్‌చార్జి వీసీ విజయభాస్కరరావు

వెంకటాచలం : మొక్కలు నాటడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని వీఎస్‌యూ ఇన్‌చార్జి వైస్ చాన్సలర్ విజయభాస్కరరావు పిలుపునిచ్చారు. మండలంలోని కాకుటూరు వద్ద ఉన్న వీఎస్‌యూలో ఎస్‌బీఐ, సీల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి వీసీ మాట్లాడుతూ గ్లోబల్ వార్మింగ్ వల్ల జీవ మనుగడకు ముప్పు వాటిల్లుతుందని, ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత, ప్రిన్సిపల్ సీహెచ్.విజయ, సిబ్బంది పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా పూజలు

మనుబోలు : వినాయక ఉత్సవాల కోసం మనుబోలు మండల కేంద్రంలోని పలు కూడళ్లలో కర్రపూజ మహోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. అర్చకుడు శ్రీనివాసులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి గుంజ(కర్ర)ను ప్రతిష్ఠించి ఉత్సవాలను ప్రారంభించారు. వినాయక విగ్రహ ప్రతిష్ఠకు ముందు కర్రను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేయడం ఆనవాయితీ.



ఘనంగా ఎల్‌ఐసీ వ్యవస్థాపక దినోత్సవం

నెల్లూరు(అర్బన్): ఎల్‌ఐసీ 68వ వ్యవస్థాపక దినోత్సవాన్ని సోమవారం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. దర్గామిట్ట డివిజనల్ కార్యాలయంలో, సీఏబీ బ్రాంచ్‌లో, సీబీ–1లో, బృందావనం సీబీ–2 బ్రాంచ్‌ల్లో వేడుకలు చేశారు. ఎల్‌ఐసీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డివిజనల్ కార్యాలయం వద్ద ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ (ఐసీఈయూ) డివిజనల్ ప్రధాన కార్యదర్శి డి.ప్రసాద్ మాట్లాడారు. సంస్థ అభివృద్ధికి కృషి చేస్తామని ఉద్యోగులు, ఏజెంట్లు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంఎం కృష్ణమూర్తి, ఐసీఈయూ డివిజనల్ అధ్యక్షుడు సుందరబాబు, ఏఓఐ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజశేఖర్, జిల్లా కార్యదర్శి సీహెచ్ నరసింహారావు, సీబీ–2 బ్రాంచ్‌లో ఏఓఐ నాయకులు హజరత్‌రెడ్డి, మేకల నరసింహారావు, సీఏబీ బ్రాంచ్‌లో మేనేజర్ ఆర్.ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.